క్లుప్తంగా

బీఆర్ఎస్ శ్రేణులకు అండగా ఉంటా



డిచ్‌పల్లి: బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు అండా ఉంటానని రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ హామీ ఇచ్చారు. నగరంలోని ఆయన నివాసంలో సోమవారం బాజిరెడ్డిని డిచ్‌పల్లి మండల బీఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన మాట్లాడుతూ.. పార్టీ శ్రేణులు ఇతర పార్టీల ప్రలోభాలకు ఆకర్షితులు కాకుండా బీఆర్ఎస్‌లోనే ఉండాలని సూచించారు. మళ్లీ మనకు మంచి రోజులు వస్తాయని అన్నారు. చింత శ్రీనివాస్ రెడ్డి, దాసరి ఇందిర లక్ష్మీనర్సయ్య, నయీం, సర్పంచ్ తేలు గణేష్ ఉన్నారు.

సిరికొండ: రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌ను మండల బీఆర్ఎస్ నాయకులు సోమవారం కలిశారు. నాయకులు శ్రీనివాస్, సంతోష్‌రెడ్డి, నర్సారెడ్డి, అన్సర్, గంగాధర్, జీవన్‌రెడ్డి, తిర్మల్ పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీలకు ఎంపిక



సిరికొండ: జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు సిరికొండ ప్రభుత్వ ఆదర్శ పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ సునీత, పీడీ కిషన్ తెలిపారు. జిల్లా కేంద్రంలో ఇటీవల నిర్వహించిన జాతీయ ఇంటర్ జిల్లా జూనియర్ అథ్లెటిక్స్‌లో విద్యార్థులు రక్షిత్, శివకుమార్‌లు 600 మీటర్ల పరుగు పందెంలో గెలుపొంది జాతీయ స్థాయి పోటీలకు ఎంపికరయ్యారని తెలిపారు. హరిణి 60 మీటర్ల పరుగు పందెంలో ద్వితీయ స్థానంలో నిలిచినట్లు తెలిపారు. జనవరిలో గుజరాత్‌లో జరగనున్న పోటీల్లో వారు పాల్గొంటారని వారు తెలిపారు.

ఎంపీపీపై అవిశ్వాస తీర్మానానికి యత్నించడం సరికాదు



నిజామాబాద్‌నాగారం: మాక్లూర్ దళిత ఎంపీపీ మస్కు ప్రభాకర్‌పై అవిశ్వాస తీర్మానానికి ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి ప్రయత్నాలు చేయడం సరికాదని మాల మహానాడు జిల్లా గౌరవ అధ్యక్షుడు గొరుకంటి లింగన్న, జిల్లా అధ్యక్షుడు మోహన్‌రావు అన్నారు. నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో సోమవారం వారు మాట్లాడారు. ప్రజాస్వామ్య బద్ధంగా గెలిచిన ఎంపీపీపై ఇలా కుట్ర పూరిత పనులు చేయడం మానుకోవాలన్నారు. నాయకులు ప్రదీప్, ఐలాపూర్ మోహన్, మాల మహానాడు జిల్లా ప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



జక్రాన్‌పల్లి: కేంద్ర ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో బ్రహ్మానందం సూచించారు. మండలంలోని చాంద్‌మియాబాగ్ తండాలో సోమవారం కేంద్రం ప్రభుత్వం చేపట్టిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర పథకాలపై ప్రజలకు ఎంపీడీవో అవగాహన కల్పించారు. సర్పంచ్ బాదవత్ కిషన్‌నాయక్, ఏపీఎం రవీందర్‌రెడ్డి, ఏపీవో రవి, జీపీ కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ



ఇందల్వాయి: రాష్ట్ర ఏకలవ్య ఆదర్శ పాఠశాలల ఆధ్వర్యంలో ఎల్లారెడ్డిపేటలో నిర్వహించిన క్రీడాపోటీలలో మండలంలోని ఏకలవ్య ఆదర్శ పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. అండర్ 14, అండర్ 17 ఖోఖో, అండర్ 17, అండర్ 19 వాలీబాల్ పోటీల్లో ప్రథమస్థానిసాధించారు. అథ్లెటిక్స్‌లో అండర్ 19రెజ్లింగ్‌లో ప్రథమ, అండర్ 17 షాట్‌పుట్‌లో ద్వితీయ, అండర్17 100 మీటర్లు, 400 మీటర్లు పరుగు పందెంలో ద్వితీయ, అలాలే వివిధ క్రీడాల్లో బహుమతులు సాధించారు. దీంతో పాఠశాల/కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ విద్యార్థులను అభినందించారు. ఉపాధ్యాయులు సుష్మ, సంధ్య తదితరులు ఉన్నారు.

తెయూ సమస్యలు పరిష్కరించాలి

- పరిపాలనా భవనాన్ని ముట్టడించిన పీడీఎస్‌యూ నాయకులు
- రిజిస్ట్రార్‌కు వినతిపత్రం అందజేసిన ఏబీవీపీ ప్రతినిధులు



తెయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ యాదగిరికి వినతిపత్రం అందజేస్తున్న ఏబీవీపీ నాయకులు

తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణ యూనివర్సిటీలో క్రీడా సమస్యలను పరిష్కరించాలని వర్సిటీ పీడీఎస్‌యూ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో పలువురు విద్యార్థులు పరిపాలనా భవనం ముట్టడించి, రిజిస్ట్రార్ ఛాంబర్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ నాయకులు ఆకాష్, రవీందర్, అక్షయ్ మాట్లాడుతూ.. వర్సిటీలో క్రీడాపోటీలు నిర్వహించడం లేదని, విద్యార్థులను జాతీయ స్థాయి పోటీలకు తీసుకెళ్లడం లేదని ఆరోపించారు. అలాగే క్యాంపస్ క్రీడామైదానం చదును చేసి ఆటలకు అనుకూలంగా ఏర్పాటు చేయాలన్నారు. నాయకులు మోహిత్, యశ్వంత్, రామకృష్ణ, హన్మాండ్లు, సాయికృష్ణ, మణికంఠ, గంగూలీ, రాము, అశ్విత్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

ఇండోర్ స్టేడియం నిర్మించాలి..

యూనివర్సిటీలో ఉన్న క్రీడా సమస్యలను పరిష్కరించాలని, ఇండోర్ స్టేడియం నిర్మించాలని కోరుతూ సోమవారం ఏబీవీపీ ఆధ్వర్యంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ యాదగిరికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు శివ మాట్లాడుతూ.. వర్సిటీలో స్పోర్ట్స్ డిపార్ట్‌మెంట్ చాలా దారుణ పరిస్థితిలో ఉందన్నారు. క్యాంపస్ గ్రౌండ్‌ని బాగు చేయాలని, క్రీడా సామగ్రి, స్పోర్ట్స్ కిట్స్ అందుబాటులో ఉంచాలన్నారు. నాయకులు నాగరాజు, నాయకులు ప్రమోద్, సాయికుమార్, వినోద్, సంతోష్, మణి, ప్రసాద్, సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.



తెయూ పరిపాలనా భవనం వద్ద ధర్నా నిర్వహిస్తున్న పీడీఎస్‌యూ నాయకులు

రూరల్ ఎమ్మెల్యేకు వినతి..

డిచ్‌పల్లి: తెలంగాణ యూనివర్సిటీలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డిని తెలంగాణ యూనివర్సిటీ ఎస్ఎస్‌యూఐ నాయకులు కోరారు. ఈమేరకు వారు సోమవారం ఆయనకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎస్‌యూఐ నాయకులు మాట్లాడుతూ.. వర్సిటీలో నూతనంగా వసతి గృహాలు నిర్మించేలా చర్యలు తీసుకోవాలన్నారు. వర్సిటీ రెగ్యులర్ వీసీని నియమించాలని, హెల్త్ సెంటర్‌లో వైద్యులు, సిబ్బందిని ఏర్పాటు చేయాలన్నారు. వర్సిటీలో క్రీడల అభివృద్ధి కోసం స్టేడియం, ఆడిటోరియం నిర్మాణానికి కృషి చేయాలని విన్నవించారు. అనంతరం ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. నాయకులు కొమిర శ్రీశైలం, అభినయ్, మహేష్, ఆశిష్, అనిల్ నంద, పవన్, అరవింద్ పాల్గొన్నారు.



రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న ఎన్ఎస్‌యూఐ నాయకులు

అన్నదాతలకు న్యాయం చేస్తాం



సాయిబాబా ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి



సుదర్శన్‌రెడ్డిని గజమాలతో సన్మానిస్తున్న ఎన్ఎస్‌యూఐ నాయకులు

- బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

నిజామాబాద్ రూరల్/నిజామాబాద్‌అర్బన్/డిచ్‌పల్లి: రాష్ట్రంలోని నూతన కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో అన్నదాతలకు న్యాయం చేస్తామని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి తెలిపారు. బోధన్ ఎమ్మెల్యే గెలుపొంది, సోమవారం ఆయన మొదటిసారిగా జిల్లాకు విచ్చేశారు. ఈసందర్భంగా ఆయన రూరల్ మండలంలోని మాధవనగర్ సాయిబాబా ఆలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ హయాంలో చేపట్టిన పథకాలపై, ప్రాజెక్టులపై దర్యాప్తు చేపడుతామన్నారు. అంతకుముందు ఆలయ ఈవో శ్రీరాం రవిందర్, పూజారులు ఎమ్మెల్యేలు సుదర్శన్‌రెడ్డికి, భూపతిరెడ్డికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం సుదర్శన్ రెడ్డిని రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి సన్మానించారు. అలాగే ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో బైక్‌ర్యాలీ నిర్వహించారు. డిచ్‌పల్లిలో సుదర్శన్‌రెడ్డికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నగేష్‌రెడ్డి ఘనంగా స్వాగతం పలికారు. మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆకుల లలిత, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు వేణురాజ్, నాయకులు మానాల మోహన్ రెడ్డి, తాహెర్‌బిన్ హుందాన్, నరాల రత్నకర్, కేశవేణు, ముప్ప గంగారెడ్డి, అమృతాపూర్ గంగాధర్, శేఖర్‌గౌడ్, ధర్మపురి సంజయ్, మునిపల్లి సాయరెడ్డి, నిఖిల్‌రెడ్డి, సాయికిరణ్, శివ, యాదగిరి, సీహెచ్‌నర్సయ్య, నవీన్‌గౌడ్ పాల్గొన్నారు.

విశ్రాంత ఉద్యోగులకు అండగా ఉంటా



సమావేశంలో మాట్లాడుతున్న అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ

- నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ

నిజామాబాద్‌నాగారం: విశ్రాంత ఉద్యోగులకు ఎల్లప్పుడు అండగా ఉంటానని, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు. ఆల్ ఇండియా ప్రభుత్వ పెన్షన్స్‌డే పురస్కరించుకొని ఆదివారం రాత్రి విశ్రాంత ఉద్యోగుల ముగింపు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ధన్‌పాల్ పాల్గొని, మాట్లాడారు. విశ్రాంత ఉద్యోగుల అనుభవం, నైపుణ్యం సమాజానికి ఎంతో అవసరమన్నారు. జిల్లా అధ్యక్షుడు రవీందర్ మాట్లాడుతూ.. తమ సమస్యలను నూతన ప్రభుత్వమైన తీర్చగలదన్న ఆశతో ఎదురుచూస్తున్నామన్నారు. అనంతరం ఇటీవల నిర్వహించిన క్రీడా పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. రిటైర్డ్ ఉద్యోగులను సన్మానించారు. మున్సిపల్ కమిషనర్ మంద మకరంద్, జిల్లా సంక్షేమ అధికారిణి రసూల్ బీ, ప్రధాన కార్యదర్శి భోజాగౌడ్, కోశాధికారి ఆశయ్య, రాజారాం, జగత్‌రెడ్డి, సీనియర్ సిటిజన్ తుల భూమన్న, బుస ఆంజనేయులు, పోతన్‌కర్ లక్ష్మీనారాయణ, సాయిలు, దారం గంగాధర్ పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లను ప్రభుత్వం ఆదుకోవాలి

డిచ్‌పల్లి: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం ద్వారా మా బతుకులు రోడ్డున పడ్డాయని, వెంటనే ప్రభుత్వం తమను ఆదుకోవాలని ఆటో డ్రైవర్లు కోరారు. ఈమేరకు మండల కేంద్రంలో సోమవారం మండలంలోని అన్ని గ్రామాల ఆటో యూనియన్ సభ్యులు ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా ఆటో డ్రైవర్లు మాట్లాడుతూ.. గత 20 సంవత్సరాలుగా ఆటోలు నడుపుతూ తమ కుటుంబాలను పోషించుకుంటున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహాలక్ష్మి పథకం ప్రవేశపెట్టి, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించిందని, దీంతో ఆటోలకు గిరాకీ లేకుండా పోయిందని వాపోయారు. గతంలో రోజుకు సుమారు రూ.500– రూ.700 లు వరకు సంపాదించుకుని, జీవనోపాధి పొందేవారమన్నారు. మహాలక్ష్మి పథకం ప్రారంభించిన నాటినుంచి రోజుకు రూ.100 – 200లు కూడా రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి ఆటో డ్రైవర్లను ఆదుకోవాలని విన్నవించారు.



డిచ్‌పల్లిలో ధర్నా చేస్తున్న ఆటో డ్రైవర్లు

రూరల్ ఎమ్మెల్యేకు సన్మానం



ఎమ్మెల్యేను సత్కరిస్తున్న అధికారులు



ఎమ్మెల్యే భూపతిరెడ్డితో పార్టీ నాయకులు

డిచ్‌పల్లి: నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డిని సోమవారం జిల్లా వ్యవసాయాధికారి (డీఏవో) వాజిద్ హుస్సేన్, రూరల్ ఏడీఏ ప్రదీప్‌కుమార్, మండల వ్యవసాయాధికారులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేసి, సత్కరించారు. అధికారులు రాంబాబు, ప్రవీణ్, జాదవ్ హీరా, దేవిక, వెంకటేష్ ఉన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

సిరికొండ: మండలంలోని గోప్యతండా సర్పంచ్ రాంచందర్ కాంగ్రెస్‌లో చేరారు. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి ఆయనకు కాంగ్రెస్ కండువా కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మొటాడి రెడ్డి సంఘం సభ్యులు, గడ్కోల్ గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను కలిసి సన్మానించారు. నాయకులు బలరాం, సంతోష్, శ్రీరాం, బన్నాజీ, బాలకిషన్, గజన్, సంతోష్, గణపతి, నరేష్, పరశురాం, శ్రీనివాస్ ఉన్నారు.

మోపాల్: మండలంలోని మంచిప్ప గ్రామంలో నాయకుడు రాజేష్ సోదరి నిశ్చితార్థ వేడుకకు రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి హాజరై, వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో ముప్ప గంగారెడ్డి, శేఖర్ గౌడ్, కెతావత్ యాదగిరి, క్యాతం హన్మండ్లు, భోజన్న, సుభాష్, ఈశ్వర్‌సింగ్, తదితరులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న ఫోన్ల అందజేత

ఖలీల్ వాడి: సెల్‌ఫోన్లకు పోగొట్టుకున్న బాధితులకు సోమవారం నగరంలోని ఒకటో టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో సీఈఐఆర్ కింద 18 సెల్‌ఫోన్లు రికవరీ చేసి, అందజేసినట్లు ఎస్‌హెచ్‌వో విజయ్‌బాబు తెలిపారు. వీటి విలువ రూ.4 లక్షలు ఉంటుందని తెలిపారు.

మైసమ్మ ఆలయ కమిటీ సభ్యులపై దాడి!

నిజామాబాద్‌నాగారం: నగరంలోని సీతారాం నగర్ కాలనీలో సోమవారం మైసమ్మ ఆలయ కమిటీ సభ్యులపై కార్పొరేటర్ పట్నం విక్రమ్‌గౌడ్ దాడి చేసినట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు కిషన్ తెలిపారు. వివరాలు ఇలా.. సదరు కార్పొరేటర్ కాలనీలో రోడ్డు వేయించడానికి రోడ్డు మీదే కంకర, డస్ట్, ఇసుక పోయించారు. పనులకు ఆలయ బోరుబావిని వాడుకొని పాడుచేశారు. రోడ్డు మీదే డస్ట్ వేయడంతో రోజుల తరబడి దుమ్ముధూళి వస్తుందని ఆలయకమిటీ అధ్యక్షుడు కిషన్, కొడుకు రాఘవేందర్ కార్పొరేటర్‌తో మాట్లాడటానికి వెళ్లగా, కార్పొరేటర్, అతడి అనుచరులు వారిపై దాడి చేశారు. దీంతో కార్పొరేటర్‌పై, తన అనుచరులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతుకు బాధితులు ఫిర్యాదు చేశారు. 5వ టౌన్‌లో సైతం ఫిర్యాదు చేశారు. స్థానికులు అంబదాస్, జలేందర్, ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు సరికాదు



ఆర్మూర్‌టౌన్: బీజేపీ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డిపై బీఆర్ఎస్ దళిత ప్రజాప్రతినిధులు చేసిన అనుచిత వ్యాఖ్యలు సరికాదని, వాటిని తీవ్రంగా ఖండిస్తున్నామని బీజేపీ దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు శివకుమార్, దళిత మోర్చా రాష్ట్ర నాయకులు నల్ల రాజారాం, అందాపూర్ రాజేష్ అన్నారు. ఈమేరకు సోమవారం పట్టణంలో అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా బీజేపీ నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి, ఎంపీపీ ప్రభాకర్, ఇంకా ఎవరైనాగాని అ వినీతి అక్రమాలకు పాల్పడినట్లయితే కచ్చితంగా వారికి చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. నాయకులు సాయి తదితరులు పాల్గొన్నారు.

పెన్షన్ ఉద్యోగుల ప్రాథమిక హక్కు



సమావేశంలో మాట్లాడుతున్న రామచంద్రుడు

నిజామాబాద్ సిటీ: పెన్షన్ ఉద్యోగుల ప్రాథమిక హక్కని బీఎస్ఎన్ఎల్ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామచంద్రుడు అన్నారు. నగరంలో సోమవారం బీఎస్ఎన్ఎల్ ఆధ్వర్యంలో పెన్షనర్స్‌డే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై, మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెన్షన్ ఖర్చులు తగ్గించుకోవాలని ఆలోచిస్తున్నాయని, పెన్షన్ భారంగా మారిందని ఆలోచన చేస్తోందని, పర్యవసానంగా ఉద్యోగులకు పెన్షన్ రద్దు చేయుటకు, తగ్గించుటకు కుట్రలు పన్నుతోందని ఆరోపించారు. నాయకులు శంకర్, రాంమోహన్‌రావు, ఈవీఎల్ నారాయణ, మధుసూదన్, సాయన్న తదితరులు పాల్గొన్నారు.

పెన్షనర్స్‌డేని విజయవంతం చేయండి

నిజామాబాద్‌నాగారం: తెలంగాణ ఆల్ పెన్షనర్స్–రిటైర్డ్ పర్సన్స్ ఆధ్వర్యంలో మంగళవారం న్యూ అంబేడ్కర్ భవనంలో నిర్వహించనున్నట్లు జిల్లా అధ్యక్షుడు రామ్మోహన్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి ప్రొఫెసర్ కోదండరాం, జిల్లా అధికారులు పాల్గొననున్నట్లు తెలిపారు.

అగ్గి మల్లన్న రథోత్సవం

జక్రాన్‌పల్లి: మండలంలోని అర్గుల్‌లో అగ్గి మల్లన్న జాతర ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఉత్సవాలలో భాగంగా సోమవారం అగ్గి మల్లన్న రథోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ ఆలయకమిటీ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. సర్పంచ్ గోర్త పద్మ, ఉపసర్పంచ్ గోర్త రాజేందర్, మాజీ ఎంపీటీసీ లక్ష్మీనర్సు, యాదవ సంఘ ప్రతినిధులు నందుయాదవ్, రాజుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.



కల్తీ కల్లును నిషేధించాలి

సుభాష్‌నగర్: జిల్లాకేంద్రంలో కొనసాగుతున్న కల్తీ కల్లును నిషేధించాలని ఆలిండియా జైహింద్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింహాచారి డిమాండ్‌చేశారు. ఈమేరకు సోమవారం ప్రజావాణిలో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా నర్సింహాచారి మాట్లాడుతూ.. కల్తీకల్లు తాగిన ప్రజలు రోగాల బారిన పడి ఆస్పత్రుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. కలెక్టర్, సీపీ స్పందించి కల్తీకల్లు నిషేధించాలని కోరారు.

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	16	26	గాజరుగడ్డ	40	60
బెండకాయ	50	80	పచ్చిమిర్చి	40	60
బీరకాయ	60	80	దోసకాయ	20	40
దొండకాయ	30	50	ఆలుగడ్డ	16	35
బీర్నిసుకాయ	50	80	గోబిగడ్డ	10	20
కాకరకాయ	30	50	గోబిపువ్వు	15	30
వంకాయ	20	40	బీట్‌రూట్	30	60
పాలకూర	40	60	కరివేపాకు	60	80
మెంతికూర	40	60	చామగడ్డ	40	60
కొత్తిమీర	30	50	గోరుచిక్కుడు	60	80
పుదీనా	50	80	చిక్కుడుకాయ	50	70
క్యాప్సికం	50	80			

– సుభాష్‌నగర్

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	62,750	వెండి (కిలో)	76,800
22 క్యారెట్స్	57,870		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

	ధరలు (కిలోకు)		
చికెన్		డ్రెస్డ్	160
		లైవ్	120
స్కిన్‌లెస్	200	మటన్	750

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

- స్క్రీన్-2: యానిమల్(తెలుగు)-12.00; యానిమల్ (హిందీ)-3.45, 10.30; పిండం(తెలుగు) 7.30
- స్క్రీన్-3: పిండం(తెలుగు) 10.30, 4.30; హాయ్ నాన్న- 1.30, 7.30, 10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

- స్క్రీన్-1: యానిమల్(తెలుగు)-11.05, 6.20; హాయ్ నాన్న (తెలుగు)-3.05, 10.20
- స్క్రీన్-2: యానిమల్(హిందీ)-10.00,6.00, 10.00; యానిమల్(తెలుగు)-2.00
- స్క్రీన్-3: తికమకతండా (తెలుగు)-1.10; సామ్ బహదూర్ (ఇంగ్లీష్)- 3.40; ఎక్స్‌ట్రా ఆర్డినరీ మెన్(తెలుగు)-6.50; పిండం(తెలుగు)-10.10
- స్క్రీన్-4: లాంగ్‌లైవ్(తెలుగు)-10.20; సామ్ బహదూర్(హిందీ)-1.10 7.20; జోరుగా హుషారుగా (తెలుగు)- 4.20; కలశ (తెలుగు)-10.30

- దేవి: హాయ్ నాన్న(తెలుగు)
- నటరాజ్: యానిమల్(హిందీ)
- లలితామహల్: యానిమల్(తెలుగు)
- విజయ్: ఎక్స్‌ట్రా ఆర్డినరీ మెన్(తెలుగు)

ఆధ్యాత్మికం

వైభవంగా అయ్యప్ప మహా పడిపూజ



ఇందల్వాయి: మండలంలోని గన్నారం గ్రామంలో సోమవారం అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో మహా పడిపూజ వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా స్వామి వారికి పూజలు, పంచామృతాభిషేకాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. సర్పంచ్ మోహన్ రెడ్డి, ఎంపీటీసీ లావణ్య, వీడీసీ సభ్యులు పాల్గొన్నారు.

జెండా బాలాజీ మందిరంలో తిరుప్పావై

నిజామాబాద్ సిటీ: నగరంలోని జెండా బాలాజీ మందిరంలో సోమవారం తిరుప్పావై ప్రవచనాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం జనవరి 14 వరకు కొనసాగుతుందని ఆలయ కమిటీ చైర్మన్ జాలిగం గోపాల్ తెలిపారు. స్థానిక భక్తులు పాల్గొన్నారు.



కనుల పండువగా సుబ్రహ్మణ్య స్వామి కల్యాణం

మోపాల్(నిజామాబాద్ రూరల్): నగరశివారులోని బోర్గాం(పి)లోని సుబ్రహ్మణ్య స్వామి ఆలయ వార్షికోత్సవాల్లో భాగంగా సోమవారం శ్రీ వల్లీ దేవసేనా సమేత సుబ్రహ్మణ్యస్వామి కల్యాణం కనులపండువగా నిర్వహించారు. దీంతో ఉత్సవాలు ముగిశాయి. అంతకుముందు స్వామివారి పట్టువస్త్రాల ఊరేగింపు, ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, ఆలయ కమిటీ ప్రతినిధులు, నాయకులు ఈగ సంజీవ్ రెడ్డి,ఈగ శ్రీనివాస్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, పల్లె శ్రీనివాస్, బంటు గంగదాస్, చిట్టి సాయిరెడ్డి, ఎర్రన్న, నర్సారెడ్డి పాల్గొన్నారు.



ఘనంగా సుబ్రహ్మణ్యేశ్వర షష్టి మహోత్సవం

డిచ్‌పల్లి: మండల కేంద్రంలోని శ్రీకాశీ విశ్వనాథ ఆలయంలో సోమవారం సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్టి మహోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేదపండితులు రాజేంద్ర త్రిపాఠి ఆధ్వర్యంలో స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయకమిటీ నిర్వాహకులు భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

